తూర్పు గోదావరి
వార్త
ఆదివారం 25, మార్చి 2018 8 పేజీలు



# 27న జేఎన్‌టీయూకే దినోత్సవ వేడుకలు

**కాకినాడ సిటీ, మార్చి 24, ప్రభాతవార్త:** జేఎన్‌టీయూకే ప్రాంగణంలో ఈ నెల 27న వర్శిటీ క్రీడా, కళాశాల దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్టు వర్శిటీ పీఆర్వో సీహెచ్ సాయిబాబు తెలిపారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిధిగా ఉపకులపతి వీఎస్ఎస్ కుమార్‌తోపాటు ప్రత్యేక అతిధిగా ఒలింపిక్ పతక విజేత కరణం మల్లేశ్వరి హాజరవుతారన్నారు. గౌరవ అతిధులుగా రిజిస్ట్రార్ వీవీ సుబ్బారావు, వర్శిటీ గేమ్స్ డైరెక్టర్ జి.అబ్బయ్య పాల్గొంటారు. సాయంత్రం జరిగే కళాశాల దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిధిగా రెక్టార్ కె.పూర్ణానందం, గౌరవ అతిధిగా ఓఎస్డీ కె.వి.రమణ హాజరవుతున్నట్టు తెలిపారు. యూసిఈకే ప్రిన్సిపాల్ జీవీఆర్ ప్రసాదరాజు అధ్యక్షతన జరిగే ఈ వేడుకలకు యూసీఈకె వైస్ ప్రిన్సిపాల్ .ఎం ప్రసాద్, అకమిడ్ వైస్ ప్రిన్సిపాల్ బి.బాలకృష్ణ పర్యవేక్షిస్తారని తెలిపారు.